**అప్పగించిన పనులను సమర్థవంతంగా చేయాలి**




**ఆగస్టు 31నాటికి స్పోర్ట్స్ స్కూల్ పనులన్నీ పూర్తి కావాలి**






# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 236 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 23 ఆగస్టు 2025




**తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ముందంజ**

**యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగ పత్రాలు**

**ప్రజాభవన్ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి**

## సీఎస్ఆర్ నిధులతో మండలానికో
# అంబులెన్స్

**హైదరాబాద్, 22 (పిసిడబ్ల్యూ న్యూస్):**సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబు లెన్స్ ఏర్పాటు చేస్తాం అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం. రెప్పపాటు- కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు ప్రజాభవన్ లో 320 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి.. దాదాపు 500 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. ఆనాడు భూములిచ్చింది ఇందిరమ్మే.. ఈనాడు ఉద్యోగాలు ఇస్తోంది మిగతా2లో...

# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

**దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా**

**బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి**





## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల
# తీరుపై విస్మయం

**బూత్ స్థాయిలో ఓటర్లకు సాయం చేయాలని సుప్రీం సూచన**

**ఓటు సవరణకు గడువు పెంచాలని ఇసికి ఆదేశం**



**న్యూఢిల్లీ,ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు విచారణ కొనసాగింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. వీరు వెళ్లి సవరణలో పాల్గొనాలని సూచించింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ మిగతా2లో...




# సీపీఐ అగ్రనేత సురవరం కన్నుమూత

**అనారోగ్య కారణాలతో హైదరాబాద్‌లో తుదిశ్వాస**

**విద్యార్థి నేత నుంచి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు కొనసాగిన ప్రస్థానం**

**తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మద్దతు ఇచ్చిన నేత**

**నల్లగొండ నుంచి రెండుసార్లు ఎంపీగా ప్రాతినిధ్యం**

**సురవరం మృతిపై పలువురు ప్రముఖుల సంతాపం**

**తెలంగాణ మట్టిబిడ్డ సుధాకర్‌రెడ్డి: కేసీఆర్**

## హైకోర్టులో కెసిఆర్, హరీష్‌లకు
# చుక్కెదురు

**● పిసి ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ ● అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళతాం ● విచారణ నాలుగు వారాలకు వాయిదా**



**హైదరాబాద్, 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు సీరియస్ అయింది. మిగతా2లో...



# నక్సల్స్‌కు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మద్దతు

**అందుకే అవినీతి కేసుల్లో సమస్య రాకుండా చట్టం**

**విపక్షాల అభ్యర్థి సుదర్శన్ రెడ్డి వామపక్షవాది**

**కేరళల పర్యటనలో హోంమంత్రి అమిత్ షా**

**తిరువనంతపురం,22 (పిసిడబ్ల్యూ న్యూస్):** విపక్షాల తరఫున ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీచేస్తున్న జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి కారణంగా దేశంలో నక్సలిజం బలపడిందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఆరోపించారు. సల్వాజుడుం కేసులో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తీర్పు ఇవ్వకపోయి ఉంటే 2020 కన్నా ముందుగానే దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని అంతమొందించి ఉండేవారమని పేర్కొన్నారు. మలయాళం పత్రిక మనోరమ న్యూస్ కాన్‌క్లేవ్‌ను ప్రారంభించిన సందర్భంగా అమిత్‌షా మాట్లాడారు. ఉప రాష్ట్రపతి పదవికి తమ అభ్యర్థిగా సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేసుకోవడంతోనే కేరళలో కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలు మరింత దిగజారాయని అన్నారు. 'సుదర్శన్‌రెడ్డి అనే వ్యక్తి నక్సలిజానికి సాయం చేశారు.ఆయన సల్వా జుడుం తీర్పునిచ్చారు. సల్వా జుడుం తీర్పు ఇవ్వకపోయి ఉంటే నక్సల్స్ ఉగ్రవాదం 2020నాటికే అంతమై ఉండేది. నక్సల్స్ సిద్ధాంతాలతో స్ఫూర్తి పొందినందునే ఆయన సల్వాజుడుం తీర్పునిచ్చారు' అని అమిత్‌షా వ్యాఖ్యానించారు. మావోయిస్టులపై పోరాటంలో భాగంగా గిరిజన మిగతా2లో...

## కెసిఆర్ పాలనలో
# యూరియా కొరత లేదు



**ముందస్తు ప్రణాళికతో గ్రామాల్లోకి సరఫరా**

**అసమర్థ పాలనతో ఇప్పుడు అనేక సమస్యలు**

**ప్రజలకు కూడా కెసిఆర్ పాలనంటే తెలిసింది**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కెటిఆర్**

**హైదరాబాద్,ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులను అరిగోస పెడుతున్న ప్రస్తుత కాంగ్రెస్ పాలకుల పతనం ప్రారంభమైందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. రైతులకు యూరి యా సరఫరాలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అసమర్థ విధానాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పరిపాలన అంటే ఏమి టో తెలియని అసమర్థులు రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు, కన్నీళ్లు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ నాయకత్వం, ముందుచూపు, పకడ్బందీ పాలన అంటే ఏమిటో ఇప్పుడు తెలంగాణ సమాజానికి అర్థమైందని కెటిఆర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూరియా సంక్షోభం పైన ఆయన స్పందిస్తూ, చిల్లర రాజకీయాలు తప్ప పరిపాలన తెలియని అసమర్థులు రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు, కన్నీళ్లు వచ్చాయని ధ్వజమెత్తారు. ఒకవైపు బూతులు మాట్లాడడం మిగతా2లో...



# 25న తెలంగాణ కేబినేట్ భేటీ

**బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై చర్చ**

**కాళేశ్వరం నివేదికపైనా చర్చించే అవకాశం**

**హైదరాబాద్, 22 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ మంత్రివర్గ సమావేశం సచివాలయంలో ఈనెల 25న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం. మరో వైపు పంచాయతీ ఎన్నికల కోసం హైకోర్టు విధించిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముంది. శనివారం జరగనున్న మిగతా2లో...

## సిపిఐ కార్యదర్శిగా
# కూనంనేని

**- వరుసగా రెండోసారి ఎన్నిక**




## బిజెపి అధ్యక్షుడు రామ్ అరెస్ట్ దుర్మార్గం



## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ పక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. ?బిహార్(ఇఠశస)లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయాంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ పార్టీలో వెళ్లి ఓటు నమోదును పూర్తి చేయించాలని సూచించింది.

## సిపిఐ కార్యదర్శిగా కూనంనేని

**• వరుసగా రెండోసారి ఎన్నిక**

**హైదరాబాద్,ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ప్రజాగొంతుక, పీడిత ప్రజల ఆశాజ్యోతి, శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. మేడ్చల్ జిల్లా గాజుల రామారంలోని కామ్రేడ్ పొట్లూరి నాగేశ్వర రావు నగర్‌లో గత మూడు రోజులుగా జరుగుతున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల్లో శుక్రవారం సాంబశివ రావును ఎన్నుకున్నారు. ఈ మేరకు సిపిఐ పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్తగూడెం శాసనస భ్యుడిగా ఉన్న సాంబశివరావు ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. పార్టీ మహా సభల సందర్భంగా ఆయనను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సాంబశివ రావు పార్టీ జాతీయ నేతలు, రాష్ట్ర నేతలు, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## నక్సల్స్‌కు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

యువతను కోయ కమాండోలు, సల్వా జుడుం పేరిట ప్రత్యేక పోలీసు అధికారులుగా నియమించడాన్ని సుప్రీంకోర్టు 2011లో రద్దు చేసింది. ఇది చట్టవ్యతిరేకం, రాజ్యాంగ విరుద్ధం అని నాడు సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్న సుదర్శన్‌రెడ్డి తీర్పు చెప్పారు. వామపక్షాల ఒత్తిడితోనే కాంగ్రెస్ పార్టీ నక్సలిజాన్ని ప్రోత్సహించే వ్యక్తిని తమ అభ్యర్థిగా నిలబెట్టిందని షా ఆరోపించారు.

## సీపీఐ అగ్రనేత సురవరం కన్నుమూత

**హైదరాబాద్,ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీపీఐ అగ్రనేత, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి (83) కన్నుమూశారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిశారు. సీపీఐ రాష్ట్ర మహాసభలు మూడు రోజులుగా హైదరాబాద్ శివారులోని జరుగుతుండగా, శుక్రవారం నూతన కమిటీ ఎన్నికతో సభలు ముగిశాయి. ఇంతలోనే సురవరం మరణ వార్త తెలియడంతో సీపీఐ నాయకులు, కార్యకర్తలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సురవరం మరణం విషయం తెలియగానే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని కొండ్రావుపల్లి గ్రామంలో 1942 మార్చి 25లో జన్మించిన సురవరం.. 1998, 2004లో రెండుసార్లు నల్లగొండ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. సీపీఐ విద్యార్థి విభాగం ఏఐఎస్ఎఫ్ నుంచి మొదలైన ఆయన ప్రస్థానం సీపీఐ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది.

## బిజెపి అధ్యక్షుడు రామ్ అరెస్ట్ దుర్మార్గం

**• బిజెపి అంటే ఎందుకంత భయం: ప్రభుత్వంపై బండి విమర్శ**

**హైదరాబాద్,ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అరెస్టును కేంద్ర మంత్రి బండి సంజయ్ ఖండించారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుంటే ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భారత రాష్ట్ర సమితి బాటలోనే నడుస్తోందని మండిపడ్డారు. అరెస్టులతో వైఫల్యాలు కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం యత్నిస్తోందని విమర్శించారు. తక్షణమే రామచందర్‌రావు, కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భాజపా నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. అరెస్టు చేసిన నాయకులు, కార్యకర్తలను విడుదల చేయాలన్నారు. చేయాల్సింది అరెస్టులు కాదు.. సమస్యల పరిష్కారమని చెప్పారు. నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజాక్షేత్రంలో మట్టి కరిపించడం ఖాయమన్నారు.జీహెచ్ఎంసీలో సమస్యల పరిష్కారం కోరుతూ భాజపా శుక్రవారం సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చింది. దీంతో పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ వద్ద ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును హైదరాబాద్‌కు వస్తుండగా అరెస్టు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు– కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళు న్న ఆయన్ని ఎందుకు అరెస్ట్ చేశారని ఈ సందర్భంగా పోలీసులను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం గత బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తుందని మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తల అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవాలనుకుంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. అయినా బీజేపీ అంటే అంత భయమెందుకు అని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్దతిలో నిరసన చేస్తున్న బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు– అని అభివర్ణించారు. తక్షణమే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అరెస్టయిన బీజేపీ కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

## కెసిఆర్ పాలనలో యూరియా కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)


తప్ప చేతలు రాని ఢిల్లీ పార్టీల నాయకులకు, మరోవైపు వందేళ్ల విజన్‌కు నిలువెత్తు రూపమైన కెసిఆర్‌కు ఉన్న స్పష్టమైన తేడా నాలుగు కోట్ల తెలంగాణ సమాజానికి ఇప్పుడు అర్థమైపోయిందని వ్యాఖ్యానించారు.గతంలో ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో యూరియాను సకాలంలో తెప్పించడానికి ఎన్నెన్ని ప్రణాళికలు, కసరత్తులు జరిగాయో ఆయన వివరించారు. వ్యవసాయ అధికారులతో కెసిఆర్ వరుస సమీక్షలు నిర్వహించేవారని, కేంద్రానికి ప్రతి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు సమర్పించేవారని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఎసిలోని నౌకాశ్రయాలకు మన అధికారులను పంపి, సరఫరాను పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ చేసేవారని తెలిపారు. యూరియా సరఫరా కోసం దక్షిణ మధ్య రైల్వే అధికారులకు స్వయంగా కెసిఆర్ ఫోన్ చేసి, 25 స్పెషల్ గూడ్స్ ట్రెయిన్‌లను ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారని పేర్కొన్నారు. అవసరమైతే పక్క రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులతో నేరుగా సంప్రదింపులు జరిపి, ఏకంగా 4 వేల లారీలను రంగంలోకి దించేలా సన్నాహాలు చేసేవారని తెలిపారు. కెసిఆర్‌కు ఉన్న ఈ ముందుచూపు, దక్షత కాంగ్రెస్ ప్రభుత్వానికి లేకపోవడం వల్లే రాష్ట్ర ప్రభుత్వం రైతులను కష్టాల పాలు చేస్తోందని ఆరోపించారు. పరిపాలనలో కెసిఆర్‌కు ఉన్న అనుభవం, స్పష్టత ప్రస్తుత పాలకులకు లేవని, అందుకే రైతులు ఇబ్బందులు పడుతున్నారని కెటిఆర్ పేర్కొన్నారు.

# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

**దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా**

**బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి**

**పాట్నా,ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు.



తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ– పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# హైకోర్టులో కెసిఆర్, హరీష్‌లకు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

ముందస్తుగా మీడియా సమావేశం నిర్వహించి.. 60 పేజీల రిపోర్ట్ బయట పెట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అన్ని పబ్లిక్ డొమైన్ నుంచి వెంటనే రిపోర్ట్ తొలగించాలని ఆదేశించింది. కమిషన్ 8ఇ, 8ఈ నోటీసులు ఇవ్వకుండా.. పిటీషనర్లపై ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధమని అభిప్రాయ పడింది. మూడు వారాల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇక రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే రేవంత్ ప్రభుత్వం కమిషన్ వేసిందని కేసీఆర్, హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగింది. అందులో భాగంగా శుక్రవారం కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్న హైకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ఉంటే.. దానిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో నిరాశ ఎదురైనట్లు అయింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు అడ్వకేట్ జనరల్ శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అందిన నివేదకను అసెంబ్లీలో ప్రవేశ పెడతామని కోర్టుకు స్పష్టం చేశారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంటే.. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కోర్టుకు ఏజీ వివరించారు. అంతలో హరీష్ రావు తరఫు న్యాయవాది సుందరం తన వాదనలు వినిపిస్తూ.. మొత్తం కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ వారిపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని కోరుతున్నామని కోర్టు దృష్టికి న్యాయవాది సుందరం తీసుకు వెళ్లారు. అంతేకాకుండా.. జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో కంటే.. ముందే మీడియాకు ఇచ్చి.. తమ పిటిషనర్ల పరువుకు భంగం కలిగించారని కోర్టుకు న్యాయవాది సుందరం తెలిపారు. ఆ క్రమంలో ఈ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటు–ందని కోర్టుకు ఏజీ వివరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు పగుళ్లు ఏర్పడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 13 నెలల పాటు వందలాది మందిని విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌లను సైతం విచారించి.. కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కర్మ, కర్త, క్రియా అంతా కేసీఆర్ అంటూ ఈ విచారణలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ఈ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

# సీఎస్ఆర్ నిధులతో మండలానికో అంబులెన్స్

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ సర్కారేనని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని తప్పుడు ప్రచారంచేశారు..కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని నిరూపించామన్నారు భట్టి విక్రమార్క. ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చని భట్టి విక్రమార్క అన్నారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును జయించవచ్చన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు– చేస్తున్నట్లు– చెప్పారు. దీనిలో 2,600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నామన్నారు. కన్వెన్షన్, నాన్‌కన్వెన్షన్ ఎనర్జీ అందించే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలో అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అధికారంలోకి రాగానే న్యూ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చామన్నారు. 51 లక్ష కుటుంబాలకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. ఏటా రూ.17 వేల కోట్లు– ప్రభుత్వం విద్యుత్ శాఖకు కడుతోందన్నారు భట్టి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చని చెప్పారు భట్టి. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు– చేస్తామన్నారు. 5 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు– చేసి 2600 మంది విద్యార్థులు చదువుకునే వసతులు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 25న తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ– సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు– ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న కేబినెట్ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం.. ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమాచాం పంపించే వీలుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అంశంలో హైకోర్టు విచారణపై కూడా చర్చించి.. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా నిర్ణయం తీసునే అవకాశం ఉంది. దీనికోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం నివేదికపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ఇటీవల హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టిన అనంతరం చర్యలు తీసుకుంటామని న్యాయస్థానానికి ప్రభుత్వం సమాధానం ఇచ్చింది.కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు ఈ భేటీలో తేదీలను ఖరారు చేయనున్నట్టు–గా తెలుస్తోంది.

## ఎసిబికి చిక్కిన జాయింట్ సబ్ రిజిస్ట్రార్

**కరీంనగర్,ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డి ఎసిబి వలకు చిక్కారు.వివరాలలోకి వెళితే.. డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం ఒక బాధితుడి నుంచి రూ.5 వేలు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ డిమాండ్ చేశాడు. అయితే, లంచం డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న అధికారులు శుక్రవారం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ లంచం డబ్బులు స్వీకరిస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టు–కున్నారు. తదుపరి విచారణ కోసం అతనిని కరీంనగర్ కోర్టుకు తరలించనున్నట్లు– ఎసిబి డిఎస్‌పి మధు తెలిపారు.

# గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ: మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్,ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రాజెక్టులను పూర్తి చేయడం,రైతులకు న్యాయం చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారంలో ఆయన పర్యటించారు. అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వీర్లగడ్డ తండాలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలో భూసేకరణకు రూ.25 కోట్లు– కేటాయించి నట్లు చెప్పారు. ఎన్‌జీటీ కేసుకు సంబంధించి ప్రభుత్వం రూ.10 కోట్లు– చెల్లించిందని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తిచేసి ఈ ప్రాంత రైతులకు నీరందిస్తామని పేర్కొన్నారు. రైతులను రెచ్చగొట్టేలా భారత రాష్ట్ర సమితి వ్యవహరిస్తోందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి రిజర్వేషన్లు సాధించుకోవాలన్నారు.

## వైద్యశాఖలో ఖాళీల భర్తీకి నిర్ణయం

**• 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్**

**హైదరాబాద్,ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి రేవంత్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్‌లో 1616, ఆర్టీసీ హాస్పిటల్‌లో 7 పోస్టులు భర్తీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆయా దరఖాస్తులకు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ గడువు విధించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ పోస్టుల భర్తీతో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోని హాస్పిటళ్లలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరుగనున్నాయి. జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యూనిటీ– హెల్త్ సెంటర్లలో వైద్య సేవలు మరింత మెరుగవనున్నాయి. పల్లెలకు స్పెషాలిటీ– వైద్య సేవలు చేరువ అవనున్నాయి. ఆరోగ్యశాఖలో ఇప్పటికే సుమారు 8 వేల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. మరో 7 వేల పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.

# ఆగస్టు 31నాటికి స్పోర్ట్స్ స్కూల్ పనులన్నీ పూర్తి కావాలి

- సెప్టెంబర్ మొదటి వారంలో స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభించాలి
- ఇక ఏమాత్రం ఆలస్యం చేయకూడదు
- విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు ఉండాలి
- రాష్ట్రంలో బెస్ట్ స్పోర్ట్స్ స్కూల్ గా తయారు చెయాలి
- క్రికెట్ స్టేడియం స్థల సేకరణకు ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించాలి
- ఉనికిచర్ల వద్ద ఉన్న 22 ఎకరాలు క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు అనువైన స్థలం
- అక్కడ క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలి
- దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయాలి
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హన్మకొండ ఆగస్టు 22(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ జేఎన్ఎస్ లో తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో సౌకర్యాల కల్పన, ప్రారంభోత్సవ ఏర్పాట్లపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి నేతృత్వంలో కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, కలెక్టర్ స్నేహ శబరీష్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఇతర ఉన్నతాధి కారులతో కూడా కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 31వ తేదీ నాటికి హనుమకొండ జేఎన్ఎస్ లో తాత్కాలికంగా నిర్వహించనున్న స్పోర్ట్స్ స్కూల్ లో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులను ఆదేశించారు శుక్రవారం కుడా కార్యాల యంలో హనుమకొండ జేఎన్ఎస్ లో తాత్కాలి కంగా ఏర్పాటు చేయనున్న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో సౌకర్యాల కల్పన పై కుడా ఛైర్మన్ వెంకట్రాం రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, కలెక్టర్ స్నేహ శబరీష్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఇతర ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ స్కూల్ లో చేస్తున్న సౌకర్యాలు, వాటి పనుల పురోగతి, స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభోత్సవం, ఏర్పాట్లు తదితర అంశాలపై ఎమ్మెల్యేలు, కలెక్టర్, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్, స్పోర్ట్స్, ఆర్ అండ్ బీ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి చర్చించారుఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలోనే మంచి వసతులు కలిగిన పాఠశాలగా ఉండాలని, వరంగల్ స్పోర్ట్స్ స్కూల్ బాగుందని విద్యార్థులు చాటి చెప్పే విధంగా సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఆగస్టు 31 లోగా స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణకు సంబంధించిన అన్ని వసతులు, సౌకర్యా లు కల్పనకు సంబందించిన అన్ని పనులు పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్ స్కూల్ లో సౌకర్యాలు కల్పించడంలో అధికారులు ఆలస్యం చేయొద్దు అని అన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో స్పోర్ట్స్ స్కూల్ ను ప్రారంభించుకునే విధంగా ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. జేఎన్ఎస్ లో ఏర్పాటు చేసే స్పోర్ట్స్ స్కూల్ లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్, స్పోర్ట్స్ విద్యార్థులకు వసతి, భవనాలకు రంగులు వేయడం, లైట్లు, తదితర ఏర్పాట్లను సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు త్వరగా పూర్తి చేయాల న్నారు. జిల్లాలో శాశ్వత స్పోర్ట్స్ స్కూల్ నిర్మాణానికి అన్నీ అనుకూలంగా ఉన్న భూములను త్వరగా గుర్తించాలని కలెక్టర్ స్నేహ శబరీష్ కు సూచించారు. హైదరాబాద్, ఇతర నగరాల్లోని స్పోర్ట్స్ స్కూల్స్ లో ఉన్న సౌకర్యాలు, సదుపాయాలను పరిశీలించాలన్నారు. వరంగల్ లో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు, సౌకర్యాల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా ప్రాముఖ్యతను చూపిస్తున్నారని పేర్కొన్నారు. మడిపల్లి, ధర్మసాగర్ ఏరియాలలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించాలన్నారు. అలాగే క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు సంబందించి స్థలాన్ని వెంటనే గుర్తించాలని తెలిపారు. ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల వద్ద ఉన్న 22ఎకరాలు క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు అనువైన స్థలం అని వెల్లడించారు. ఆ స్థల సేకరణకు ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించెందుకు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, కూడా అధికారు లు చర్యలు తీసుకో వాలని సూచించారు. వీలైనంత తొందరగా స్థల సేకరణ పూర్తి చేయాలనీ అన్నారు. దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నగరానికి అతి దగ్గరలో ఉన్న దేవునూరు గుట్టలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హామీ ఇచ్చారని తెలిపారు. దీనిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎకో టూరిజం డెవలప్ చేయడం ద్వారా ఆ ప్రాంతం మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

ఈ సమావేశంలో హనుమ కొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా యువజన క్రీడాధికారి అశోక్ కుమార్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పిల్లలకు బిక్షాటన చేయిస్తున్న వారి కోసం స్పెషల్ డ్రైవ్...

- పిల్లలకు బిక్షాటన నుంచి విముక్తి
- అక్షరాస్యత శాతం పెరగాలంటే రాష్ట్ర వ్యాప్తంగా దృష్టి పెట్టాలి



**కరీంనగర్,ఆగస్టు22(పీసీడబ్ల్యూ న్యూస్):** నేడు కరీంనగర్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బిక్షాటన చేస్తున్న పిల్లలకు బిక్షాటన కూపం నుంచి విముక్తి కల్పించే కార్యక్రమం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం మరియు జిల్లా బాల సంరక్షణ అధికారులు మస్జిద్ ల వద్ద దర్గాల వద్ద బిక్షాటన చేయిస్తున్న వారి పైన చర్యలు తీసుకుని పిల్లలకు చదువుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగింది సంచార ముస్లిం తెగల లో నిరక్షరాస్యత అధికంగా ఉండటానికి ముఖ్య కారణం పిల్లలకు బిక్షాటన చేయించడమే అని ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు ఎండి షబ్బీర్ పేర్కొన్నారు మరియు డిస్ట్రిక్ట్ చిల్డ్రన్స్ ప్రొటెక్ట్ ఆఫీసర్ పర్వీన్ మేడమ్ కి వారి టీమ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారుజిల్లా అధ్యక్షులు ఎండి దావూద్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు షేర్ ఆలీ ఆదేశాలతో ఈ రోజు శుక్రవారం కావడం తో కరీంనగర్ లో ఉన్న వివిధ మస్జిద్ లలో మా టీమ్ లు చేరుకుని కొందరికి కౌన్సిలింగ్ ఇచ్చాం, కొందరికి మైనారిటీ హాస్టల్స్ లో చేర్పించడానికి సహకారం అందించబోతున్నాం, కొందరి పైన కేసులు నమోదు చెయ్యడం జరుగుతుంది, రాష్ట్ర కోశాధికారి ఎండి షాదుల్లా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సంచార ముస్లిం తెగల లో బాల కార్మికులు బాల భిక్షాటన కారులు లేకుండా చేయడానికి ఉద్యమిస్తామని అన్నారుపిల్లలే కాదు పెద్దలు కూడా భిక్షాటన చెయ్యడం తప్పు ఇస్లాం కూడా భిక్షాటన ను నిషేధించింది, కష్టపడి పని చెయ్యాలని పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో భిక్షాటన చేయించకూడదు ఒక వేళ బిక్షాటన చేయిస్తున్న వారు మారకపోతే ప్రభుత్వ పథకాలు, వసతులు పెన్షన్, రేషన్ కార్డు,గ్యాస్,త్రాగునీరు, లాంటివి అందకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరతామని అన్నారుఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షబ్బీర్ రాష్ట్ర కోశాధికారి ఎండి షాదుల్లా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్ ఉపాధ్యక్షులు ఉమర్ ఫరూక్ జాయింట్ సెక్రటరీ అజ్మత్ గోరేపాషా హైదర్ యూనిస్ నయీం తదితరులు పాల్గొన్నారు.

# మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులందరూ డబ్ల్యూజేఐ జర్నలిస్టు సంఘంలో నూతన సభ్యత్వాల స్వీకరణ

**మంథని,ఆగస్టు22(పీసీడబ్ల్యూ న్యూస్):** టీయు డబ్ల్యూజేఐ,జేయు ఇతర జర్నలిస్టు సంఘాల సభ్యత్వాలకు వివిధ పత్రికల్లో పని చేస్తున్న పాత్రికేయులు మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నట్లు వారు ప్రకటించారు.శుక్రవారం రోజున మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ సర్వసభ సమావేశం డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ అధ్యక్షతన అట్టహాసంగా జరిగింది.టీయూడబ్ల్యూజే సంఘం ప్రతినిధుల ఏకపక్ష నిర్ణయాలకు విసుగు చెంది ఆ సంఘానికి దూరంగా ఉండాలని డివిజన్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.మంథని సాక్షి ఆర్సీ ఇంచార్జ్ డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్,డివిజన్ క్లబ్ ప్రధాన కార్యదర్శి,ముత్తారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొడారీ మల్లేష్ యాదవ్,దిశ ఆర్సి ఇంచార్జ్,క్లబ్ సహాయ కార్యదర్శి మాదర బోయిన కిషన్,జనం సాక్షి ఆర్సి ఇంచార్జ్,డివిజన్ క్లబ్ సహాయ కార్యదర్శి మాటెటి కుమార్,టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు ఏలువాక కుమార్,అనుము వీరస్వామితో పాటు,ముత్తారం మండల ప్రెస్ క్లబ్ కు చెందిన సభ్యులు పదిమంది సభ్యత్వాలకు రాజీనామాలు చేశారు.బిమంథని డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు మహావాది సతీష్,చిలువేరు మహేందర్, తాటి వాసు గౌడ్,తూర్పాటి రాము,చిలువేరు సందీప్ తో పాటు ఇతర జర్నలిస్టు సంఘాల సభ్యులు టియు డబ్ల్యూ సంఘం సభ్యులుతమ సభ్యత్వాలకు రాజీనామా చేసి డబ్ల్యూ ఐజే సంఘంలో చేరినారు.మంథని డివిజన్ ప్రెస్ క్లబ్, ముత్తారం ప్రెస్ క్లబ్ కు చెందిన టీయూ డబ్ల్యూ జే,డీజేఎఫ్ సంఘానికి రాజీనామా చేసి పలువురు పాత్రికేయులు డబ్ల్యూజే ఐ సంఘంలో పెద్ద ఎత్తున చేరి సభ్యత్వాలు స్వీకరించారు.డబ్ల్యూజే ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్,రాష్ట్ర కార్యదర్శి శివనాది ప్రమోద్ కుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి సత్యనారాయణ ఆధ్వర్యంలో సభ్యత్వాలు తీసుకోవడం జరిగింది..



# అప్పగించిన పనులను సమర్థవంతంగా చేయాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హన్మకొండ ఆగస్టు 22(పిసిడబ్ల్యు న్యూస్):** పోలీస్ అధికారులకు అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వర్తిం చాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సింగ్ తెలియజేశారు. హెడ్ కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు పదోన్నతి పొందిన రమేష్, కుమార్ స్వామి శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్ర చిహ్నాలు అలంక రించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజల నమ్మకానికి తగ్గట్లుగా పని చేసి ప్రజల అభిమానాన్ని పొందాలని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి సి ఆర్ బి ఏసీపీ డేవిడ్ రాజు, ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు

# కుమ్మర సంఘం మండల అధ్యక్షుడిగా ప్రసాద్



**పలిమెల, ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా సర్వాయిపేటకు గ్రామానికి చెందిన చేతరాసి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మండల కమిటీని ఇన్చారర్జ్ తాటికంటి రవికుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా చంద్రమౌళి, మహిళా అధ్యక్షురాలిగా కవిత, ఉపాధ్యక్షుడిగా రాజేష్, కోశాధికారిగా నవీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కుమ్మరులా ఐక్యతకు కులస్తుల అందరిని ఏకతాటి మీదికి తీసుకురావడంతో పాటు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా భాద్యుల సహకారంతో మండల కమిటీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా భాద్యులు కొండపర్తి ఇస్తారు, నాంపల్లి అయిలయ్య, ఆకారపు శంకర్, చిలువేరు సుధీర్, కూనారపు రఘు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యజీవిత పేదల పెన్నిధి ప్రదాత: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల ఆగస్టు 22(పీసీడబ్ల్యూ న్యూస్):** గ్రామాలు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర చేపట్టినట్లుభూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి చిట్యాలలో 40 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణ పనులకు, 3 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, చేశారు వారు మాట్లాడుతూ ఇందిరా మహిళాశక్తి ఉపాధి భరోసా కింద చేపట్టే జీవనోపాధి కార్యక్రమాలు, మహిళా సంఘాలకు కోళ్లు, పశువుల, గొర్రెల షెడ్లు, వ్యవసాయ బావుల నిర్మాణంతో పాటు పండ్ల తోటల పెంపకం, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు వంటి పనుల మంజూరు పత్రాలు అందచేశారు

# ఈనెల 24న సీరోల్ ఆర్యవైశ్య మండల నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం

**మహబూబాబాద్ జిల్లా సీరోల్ ఆగస్టు 22(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం ఆర్యవైశ్య ప్రథమ కమిటీ కళ్యాణ మండపంలో 24 వ తేదీన ఆదివారము రోజున ఉదయం 10:00 గంటలకి రాష్ట్ర జిల్లా అధ్యక్షుల సహకారంతో నూతన ప్రమాణ స్వీకారం జరుగును. నూతన మండల ఆర్యవైశ్య అధ్యక్షులుగా ఎన్నికైన ప్రతాపనీ పుల్లయ్య మాట్లాడుతూ సీరోల్ మండల ఆర్యవైశ్య నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారానికి ఆర్యవైశ్య మహాసభల జిల్లా నుంచి ముఖ్య అతిథులుగా వచ్చే వారికి మన మండల ఆర్యవైశ్య సంగం తరుపున సభ్యులందరం పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని కోరుకుంటున్నాను.అదేవిధంగా ప్రతి గ్రామం నుండి ఆర్యవైశ్యులు కుటుంబ సమేతంగా వచ్చి ప్రమాణ స్వీకరోత్సవాన్ని విజయవంతం చేయగలరని కోరుకుంటున్నాను.

# కాజీపేట దర్గాను దర్శించిన జిల్లా కలెక్టర్



**హన్మకొండ ఆగస్టు 22(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. సయ్యద్ అఫ్జల్ బియభాని దర్గా ఉర్సు ఉత్సవాలలో భాగంగా శుక్రవారం హన్మ కొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు దర్శించు కున్నారు. దర్గాలో పలువురు ముస్లిం పెద్దలతో కలిసి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, కాజీపేట తహసిల్దార్ భావు సింగ్, పలువురు ముస్లిం పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ





**గంగాధర ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు గంగాధర మండలం గట్టు బూత్కూరు అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించనైనది. ఈ సందర్భంగా సిడిపిఓ నరసింగ రాణి మాట్లాడుతూ తల్లులకు పిల్లలకు పోషకాహారం, ఆరోగ్యం గురించి మరియు బాలామృతం గురించి వివరించి చెప్పినారు, బరువు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, పిల్లలను తప్పకుండా ఎన్ ఆర్ సి కి పంపించాలని చెప్పినారు, ఆరోగ్య మహిళా ప్రోగ్రాం గురించి వివరించనైనది, గర్భవతులు బాలింతలు పిల్లలు అందరూ తప్పకుండా అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని చెప్పినారు, ఈ సందర్భంగా గర్భవతులకు శ్రీమంతాలు పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించినైనది, ఈ కార్యక్రమంలో నర్సింగరాణి , సూపర్వైజర్ రేణుక, డాక్టర్ శిరీష, సెక్రటరీ పవన్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ నయీమ్ రాజ్య లత, సఖి సెంటర్ పద్మావతి, శైలజ, అంగన్వాడీ టీచర్లు అనంతలక్ష్మి, సరోజ, రజిత తల్లులు మరియు పిల్లలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనం అప్పగించడం లేదని ఎమ్మెల్యేకి వినతి



**చిట్యాల ఆగస్టు.22 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం మూడు సంవత్సరాల క్రితం 20 లక్షలతో నిర్మించి ప్రారంభించినప్పటికీ అంబేద్కర్ సంఘానికి ఆ భవనం అప్పగించడం లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారికి అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది అంబేద్కర్ సంఘానికి అంబేద్కర్ అభిమానులకి అంబేద్కర్ వాదులకి మండల ప్రజలకి ఉపయోగంలో ఉండాల్సిన అంబేద్కర్ భవనం నిరుపయోగంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో శనిగరపు మొగిలి, గడ్డం సదానందం, పాము కుంట్ల చందర్, గుర్రం రాజమౌళి, గుర్రం శంకర్. తదితరులు పాల్గొన్నారు

## ఆగస్టు 31లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

### - జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్

**పెద్దపల్లి, ఆగస్టు -22 (పిసిడబ్ల్యూన్యూస్):** ఆగస్టు 31, 2025 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువుల కై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన/చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, జర్మనీ జపాన్, సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థి పీజీ చదివేందుకు గ్రాడ్యుయేషన్ లో 60% కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని , టోఫెల్ జి.ఆర్.ఈ. జి మ్యాట్ లలో అర్హత కలిగి ఉండడంతో పాటు పాస్ పోర్ట్ కలిగి ఉండి విదేశీ విద్యాలయంలో ప్రవేశం పొంది ఉండాలని తెలిపారు . ఆసక్తి గల పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు https://telanganaepasscbbgov.in ద్వారా ఆగస్టు 31 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఉప సంచాలకులు ఎస్సీ అభివృద్ధి శాఖ , బి.వినోద్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మనమంతా హిందువులం మనమంతా సోదరులం...

- విజయవంతంగా కొనసాగిన

### ఎస్సీ కులాల, సంచార తెగల ఆత్మీయ సమ్మేళనం...






**కరీంనగర్,ఆగస్టు22(పీసీడబ్ల్యూ న్యూస్):** సామాజిక సమరసత వేదిక, జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్ పట్టణంలోని వైశ్య భవనంలో ఎస్సీ కులాల, సంచార తెగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. మనమంతా హిందువులం మనమంతా సోదరులం అనే నినాదంతో ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక అఖిలభారత సమరసత కన్వీనర్ శ్యాం ప్రసాద్ సామాజిక సమసరసత వేదిక అఖిలభారత కళా ప్రముఖ అప్పాల ప్రసాద్ లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సి లోని 59 కులాల వాళ్ళు ఏదో ఒక సందర్భంలో కలుస్తూ ఉండటం వల్ల, సమరసతా భావం వెల్లి విరుస్తుందన్నారు. ఎస్ సి లు,ఇతర కులాల వారి మధ్య అంతరాలు తొలగిపోవాలని ఆశించినట్లుగానే,ఎస్ సి కులాల మధ్య అసమానతలు తొలగించేందుకు కృషి చేయాలన్నారు. కులం పేరుతో పరిహాసాలు ఆడొద్దని,ఎక్కువ తక్కువ భేదాలు చూపొద్దని,ఇంట్లో కుటుంబ సభ్యులకు కూడా ఉపయోగించే పదాల విషయంలో జాగ్రత్తలు చెప్పాలని,కష్ట సుఖాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా బెడ,బుడగ జంగం,మాల జంగం,మోచి,. వాల్మీకీ,మాదిగ,మాల, గోసంగి,నేతకాని, మిథుల అయ్యవార్లు,చిందు,పెద్దమ్మల వాళ్ళు,మాష్టి మొదలైన కుల పెద్దలకు సన్మానం చేశారు. ఇట్టి ప్రోగ్రాంలో సమరసతా వేదిక రాష్ట్ర కార్యదర్శి పి రామారావు,ఎస్ సి రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షులు దావు సంతోష్, జిల్లా అధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, ఎస్ సి పరిరక్షణ సమితి కార్యదర్శి కల్లేపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్రను విజయవంతం చేద్దాం...

- నగర కాంగ్రెస్ సమాయత్త సమావేశం.
- నగరంలోని ప్రతి నాయకుడు,కార్యకర్త పాల్గొనాలని కోరిన నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి...



**కరీంనగర్,ఆగస్టు22(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 24 న చొప్పదండి నియోజకవర్గం లో జరిగే జనహిత పాద యాత్ర మరియు 25 న శ్రమదానం కార్యక్రమాల ను విజయవంతం చేయాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.ముకరంపుర లోని నగర కాంగ్రెస్ కార్యాలయంలో సమాయత్త సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఉమ్మడి జిల్లా మంత్రులు,శాసన సభ్యులు మరియు ముఖ్యనాయకులు పాల్గొనే ఈ పాదయాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ రాబోయే రోజుల్లో చేయబోయే కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ప్రతి ఒక ఉమ్మడి జిల్లాలోని ఒక నియోజక వర్గంలో మొదటి దఫా పాదయాత్ర జరుగుతుందని ఈ పాదయాత్రలో నగరంలోని 66 డివిజన్ల నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నరేందర్ రెడ్డి కోరారు.ఈ నెల 24 న గంగాధర మండలం ఉప్పరిమల్యాల నుండి ప్రారంభమై కురిక్యాల చౌరస్తా మీదుగా గంగాధర వరకు పాదయాత్ర కొనసాగుతుందని 25 న ప్రభుత్వ పాఠశాలలో శ్రమదానం ఉంటుందని ఈ రెండు రోజులు తప్పకుండా పాల్గొని విజయవంతం చేయాలని ఇది మంచి అవకాశంగా భావించాలని ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొనాలని నరేందర్ రెడ్డి కోరారు.ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి తాజుద్దీన్,సీనియర్ నాయకులు సమద్ నవాబ్,చర్ల పద్మ దన్న సింగ్ డివిజన్ల అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా కేంద్రానికి టీవీ యూనిట్ పెద్దపల్లిలో అందించిన మెరుగైన సేవలకు రాష్ట్రస్థాయి అవార్డు - మహమ్మద్ సుజావుద్దీన్



**పెద్దపల్లి ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన మహమ్మద్ సుజావుద్దీన్ టీవీ యూనిట్ పెద్దపల్లి లోఅందించిన మెరుగైన సేవలకు గాను రాష్ట్ర స్థాయిలో ల్యాబ్ టెక్నీషియన్ గా అరుదైన పురస్కారం అందుకున్నారని జిల్లా ప్రధాన వైద్యశాల డి.సి.హెచ్.ఎస్.డాక్టర్ కే.శ్రీధర్ అభినందించారు.వికారాబాద్ లోని అనంతగిరి హరిత రిసార్ట్లో జరిగిన తెలంగాణ మూడవ క్షయ చాతి వ్యాధుల సమావేశానికిముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్,చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ గార్లు, టిబి.జేడీ.రాజేశం గార్లు హాజరై ప్రసంగ అంతరం రాష్ట్రస్థాయి అవార్డుల ప్రధానం చేశారు.అందులో పెద్దపల్లి జిల్లాకు చెందిన సుజావుద్దీన్ కు రాష్ట్రస్థాయి అవార్డు రావడం పట్ల జిల్లా వైద్యశాల వైద్యులు,సహచర మిత్రులు,సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ. డాక్టర్ విజయ్ కుమార్,టి.న్.జి.వో మెడికల్ ఫారం అధ్యక్షులు వి. శ్రీనివాస్ గౌడ్,టీబి యూనిట్ సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ.తిరుపతి,స్టాఫ్ సంపత్, జినాథ్ సాత్రీ,అమృత,సురేష్ నాయక్,టి హబ్ స్టాఫ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా షోయబుల్లాఖాన్ వర్ధంతి వేడుకలు...



**కరీంనగర్,ఆగస్టు22(పీసీడబ్ల్యూ న్యూస్):** బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, జర్నలిస్ట్ షోయబుల్లా ఖాన్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ముందుగా షోయబుల్లా ఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షోయబుల్లా ఖాన్ భాగ్య ప్రపంచానికి అంతగా తెలియని త్యాగధనుడని, ఆయన చరిత్రను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. షోయబుల్లా ఖాన్ ఒక తెలుగు పాత్రికేయుడని, తెలంగాణ విమోచన ఉద్యమంలో నిజాం పాలన, రజాకర్ల దురాగతాలను ఎదిరిస్తూ వార్తలు సంపాదకీయాలు రాసి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన అక్షర యోధుడని కొనియాడారు. ఆనాటి నిజాం ప్రభుత్వం ఆయన రచనలను నిషేధించినప్పటికీ, ఆయన మానవతా వాదిగా నిజాం నిరంకుషత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. ముఖ్యంగా ఆయన రచనలను ఆయుధాలుగా మార్చుకొని ప్రభుత్వ దురాగతలను ఎండగట్టారని, హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి జరిగిన ఉద్యమంలో షోయబుల్లా ఖాన్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. షోయబుల్లా ఖాన్ తెలంగాణ చరిత్రపుటల్లో ఒక మహోన్నత వ్యక్తిగా నిలిచిపోయారని, ఆయన ప్రజల మేలు కోసం చేసిన ఉద్యమాలు, కృషి త్యాగాలు మర్చిపోలేనివన్నారు. షోయబుల్లా ఖాన్ మత దురాహంకారానికి వ్యతిరేకి అని తెలిపారు. అందుకే ఆయన ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. షోయబుల్లా ఖాన్ స్ఫూర్తి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు ముందు కొనసాగాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సమీపరవేజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బషీరుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాజుద్దీన్, సమీయుల్లా అహ్మద్, షహజాద్, సాబీర్, ఫసి, ఫయాజ్ చిస్తి, ఆఫ్ నాన్, సైద్, ఫహాద్ తదితరులు పాల్గొన్నారు.

## హై స్కూల్ విద్యా బోధనపై ప్రత్యేక దృష్టి సారించాలి


### విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా పాఠ్యాంశాల బోధన ఉండాలి

### విద్యా శాఖపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ఆగస్టు-22 (పిసిడబ్ల్యూ న్యూస్):** హై స్కూల్ విద్యా బోధన పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంగా పని చేయడంలో గాడిలో పడ్డాయని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదని కలెక్టర్ తెలిపారు.హై స్కూల్ స్కూల్స్ లో పదవ తరగతి విద్యార్థుల పైనే ఎక్కువ శ్రద్ధ పెడుతున్నారని, 6 నుంచి 9వ తరగతి విద్యార్థుల కు పాఠ్యాంశాల బోధన బేసిక్స్ నుంచి నేర్పడం చాలా అవసరమని అన్నారు. ప్రతి సబ్జెక్టు పిల్లలకు సులభంగా అర్థం అయ్యేలా బోధన ఉండాలని, బోధన విధానాలలో రావాల్సిన మార్పుల పై సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 80 శాతం పిల్లలకు పాఠ్యాంశాల పై కనీస పరిజ్ఞానం ఉండాలని అన్నారు. సబ్జెక్టు ఫోరం కాంప్లెక్స్ పరిధిలో ఏర్పాటు చేసి పాఠ్యాంశాలను మెరుగ్గా బోధించేందుకు పాటించాల్సిన పద్ధతుల గురించి చర్చించాలని, జిల్లా యంత్రాంగం తరుపున అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని, ఉపాధ్యాయులు ప్రతి పాఠ్యాంశం కు సంబంధించి టి.ఎల్.ఎం తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఐ

## బ్లూమింగ్ ఒకేషనల్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు...







**కరీంనగర్ కొత్తపల్లి,ఆగస్టు22(పీసీడబ్ల్యూ న్యూస్):** నగరంలోని సీతారాంపూర్ సూర్య నగర్ లోని బ్లూమింగ్ ఒకేషనల్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లూమింగ్ ఒకేషనల్ కళాశాల కరస్పాండెంట్ మహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి ఎంచుకోవాలన్నారు. విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని, కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. వృత్తి విద్య కోర్సులతో స్వయం ఉపాధి పొందాలని, వృత్తి విద్యా కోర్సులను చేసినవారికి ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో అవకాశాలు మెండుగా ఉన్నాయని చెప్పారు. మంచిగా చదివి తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలని, తాము విద్య నేర్చుకున్న కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, దేశ సేవలో తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో బ్లూమింగ్ ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు టీచింగ్ సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ గణేష్ దేవస్థాన బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన కాట దంపతులు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలోని శ్రీ గణేష్ దేవస్థానంలో ఈ నెల ఇరవై ఏడు నుండి వచ్చే నెల ఆరవ తేదీ వరకు జరగబోయే వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేపట్టింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ను,సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కాటా సుధారాణి శ్రీనివాస్ లను ఈ మహోత్సవానికి ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం కాట శ్రీనివాస్ గౌడ్ ఆలయ కమిటీతో కలిసి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో జరగబోయే వినాయక బ్రహ్మోత్సవాలు గ్రామానికె కాకుండా ప్రజలందరికీ శ్రేయస్సు,సుభిక్షం తీసుకురావాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కవ్వంపల్లి రాజేశం కుటుంబానికి పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి...




**కరీంనగర్,ఆగస్టు22(పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మరియు సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరామర్శించారు.

## పనుల జాతర-2025 ప్రారంభోత్సవం

**- పనులు ప్రారంభం, కొత్తగా చేపట్టే పనులు భూమి పూజ కార్యక్రమం**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు మంజూరైన బర్రెల షెడ్డుకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసి ఒగ్గు శ్రీనివాస్,గ్రామ ప్రత్యేక అధికారి డిప్యూటీ ఎమ్మార్వో బాలరాజ్, గ్రామ కార్యదర్శి ఇమ్రాన్,ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశం,జి నరేందర్,డి నర్సింలు,ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయంలో వినాయక చవితి బ్రహ్మోత్సవాలు

**ఈ నెల 27 నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపిన బ్రహ్మోత్సవాల కమిటి**

**బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని ఈనెల 27వ తేదీ నుండి సెప్టెంబర్ ఆరవ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం రుద్రారం గ్రామ పరిధిలోని గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయంలో వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పటాన్చెరులోని ఎమ్మెల్యే నివాసంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా దేవాలయంలో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వంటశాల తో పాటు రాజగోపురం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా 27వ తేదీ రోజు మహాగణపతికి ప్రత్యేక పూజలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై సెప్టెంబర్ ఆరవ తేదీన జాతర, లడ్డు వేలం పాట, రథోత్సవంతో ముగుస్తాయని తెలిపారు. భక్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, మాజీ సర్పంచులు సుధీర్ రెడ్డి, వెంకన్న, అర్చకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరువు నియోజకవర్గ బీజేపీ నేతల అక్రమ అరెస్ట్.

**అరెస్టును తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్సీ అంజి రెడ్డి, గోదావరి అంజి రెడ్డి.**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల బీజేపీ చలో సెక్రటేరియట్ కార్యక్రమం తలపెట్టిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి ముందస్తుగ కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ నాయకులను అరెస్ట్ చేసింది. ఈ అరెస్టులను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్సీ అంజి, సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజి, ప్రధాన కార్యదర్శి కోలుకూరు రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా కోలుకూరు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలో నిరోధాత్మక అరెస్టులు జరగడం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలు విని పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న చోట, భయపెట్టే విధంగా అరెస్టులు చేయడం ప్రభుత్వం అసమర్థతను స్పష్టంగా చూపిస్తుంది. ఇది ప్రజల హక్కులను హరించే చర్య మాత్రమే కాకుండా,కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనా వైఫల్యం, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని చెప్పాలి. భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అరెస్టులకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. దీనికి తగిన మూల్యం భవిష్యత్ లో కాంగ్రెస్ పార్టీ చెల్లించుకోక తప్పదని వారు అన్నారు.

# రిజర్వ్ ఇన్స్పెక్టర్ స్టోర్,మోటార్ వెహికల్ స్టోర్ రూమ్‌లను ప్రారంభించిన ఎస్పీపరితోష్ పంకజ్






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో రిజర్వ్ ఇన్స్పెక్టర్ స్టోర్, మోటార్ వెహికల్ స్టోర్ రూమ్‌లను జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గతంలో ఉన్న ఆర్.ఐ. స్టోర్,మోటార్ వెహికల్ స్టోర్ రూమ్‌లు శిథిలావస్థకు చేరుకోవడంతో వాటిపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని ఆధునికరించడం జరిగిందని ఎస్పీ పారితోష్ తెలియజేశారు. ఈ స్టోర్‌లు సిబ్బందికి అందించే కిట్స్, విధి నిర్వహణలో వినియోగించే కిట్స్,టెంట్స్, క్రీడా సామాగ్రిని సురక్షితంగా భద్రపరచడానికి అనుకూలంగా ఉంటాయని అన్నారు. మోటార్ వెహికల్ స్టోర్ రూమ్‌లను ఆధునికరించడం వలన జిల్లాలోని అన్ని పోలీసు వాహనాలకు కావలసిన అన్నిరకాల విడిభాగాలను భద్రపరచడమే కాకుండా, పూర్తి స్థాయి వర్క్‌షాప్‌గా కూడా తీర్చిదిద్దినట్లు తెలియజేశారు. అనుభవజ్ఞులు,వృత్తిరిత్య నైపుణ్యం గల సిబ్బంది వాహనాలను సకాలంలో మరమ్మత్తు చేయగలుగుతారన్నారు. ఈ స్టోర్ లను నీట్ గా మెయింటెన్ చేస్తూ సిబ్బందికి అందించవలసిన కిట్ ఆర్టికల్స్ సకాలంలో అందించే విధంగా చూడాలని,మోటర్ వెహికల్ సంబంధించి (నూతన, పురాతన) విడిభాగాలను జాగ్రత్తగా భద్రపరచలాని అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట ఎ.ఆర్. డి.ఎస్.పి. నరేందర్,ఆర్.ఐలు రామారావు, రాజశేఖర్ రెడ్డి,డానియేల్,శ్రీనివాస్‌రావు,ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాదిరి ప్రిథ్వీరాజ్ కార్యాలయానికి విచ్చేసిన శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీశైలం వద్ద గల ఆశ్రమం లో శ్రావణ మాస శన్యామావాస్య సందర్భంగా 2025 ఆగస్టు 23వ తేదీ శనివారం ఉదయం 5:00 గంటల నుండి శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో శ్రీ జ్యేష్టాదేవి సమేత శనైశ్చరుల తైలాభిషేకం మరియు యజ్ఞ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడనుంది. ఈ మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ స్వయంగా మాదిరి ప్రిథ్వీరాజ్కి వారి కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మహారాజ్ కార్యాలయానికి విచ్చేసినపుడు, ప్రిథ్వీరాజ్ సత్కరించి మహోత్సవ కార్యక్రమాలపై ఆనందం వ్యక్తం చేశారు. అలాగే,ఈ మహోత్సవం విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తూ,భక్తులందరూ తప్పక ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని శ్రీ శనైశ్చరులు, జ్యేష్టాదేవి దివ్య కృపాకటాక్షాలు పొందాలని హృదయపూర్వకంగా సూచించారు. మాతృశ్రీ అనసూయమాత దివ్య ఆశీస్సులతో, శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ సన్నిధిలో,శ్రీ శ్రీ 1008 మహామండలేశ్వర్ మహంత్ డా. సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ఆధ్వర్యంలో ఈ మహోత్సవం శోభాయమానంగా నిర్వహించబడుతుందని ప్రిథ్వీరాజ్ తెలిపారు.

# కిర్బీ పరిశ్రమలో కార్మికుల యూనియన్ ఆఫీస్ ప్రారంభోత్సవం

**ప్రారంభించిన యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె రాజయ్య**

**పాల్గొన్న పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ రాజ మహేందర్, రాజు, యూనియన్ నాయకులు**

**సిఐటియు జెండా ప్రతీ కార్మికునికి అండ**







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** కార్మికులకు అండగ సిఐటియు జెండా ఉంటుందని సిఐటియు జిల్లా కోశాధికారి కే రాజయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం పాశమైలారాం పారిశ్రామిక ప్రాంతంలోని కిర్బీ పరిశ్రమలో సిఐటియు యూనియన్ ఆఫీస్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై నిరంతర పోరాడుతున్న సంఘం సిఐటియు అని అన్నారు,కార్మికుల సమస్యలన్నీ సిఐటియు ద్వారానే పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు,అనేక వేతన ఒప్పందాలు కొత్త,కొత్త సౌకర్యాలు సిఐటియు సాధిస్తుందని ఆయన అన్నారు. సిఐటియు వలనే కార్మికుల న్యాయం జరుగుతుందని, ఎల్లవేళలా నాయకత్వం అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు,పోరాడే జెండానే కార్మికులు ఆదరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ వి.ఎస్ రాజు,నాయకులు తలారి శ్రీనివాసు, లఖాన్,లక్ష్మను, రాములు, బిలాల్,శంకరు, మహేశ్వర్ రెడ్డి,ప్రభు,సుధాకర్,శ్యాంసుందర్, విట్టల్,మల్లేష్,రాజేష్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వజ్రభారతి దినపత్రిక ప్రత్యేక సంచికను ఆవిష్కరణ చేసిన వెన్నవరం వెన్నవరపు ఆదర్శ్ రెడ్డి

**• స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆవిష్కరణ**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు నియోజకవర్గం లోని వెన్నవరపు ఆదర్శ్ రెడ్డి తన కార్యాలయంలో వజ్రభారతి జాతీయ తెలుగు దినపత్రిక ద్వారా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మహనీయుల త్యాగాలను స్మరిస్తూ మహనీయుల స్ఫూర్తిగా ప్రత్యేక సంచిక ముద్రించిన పుస్తకాన్ని ఆవిష్కరణ చేయడం జరిగింది, వెన్నవరపు ఆదర్శ్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ కోఆర్డినేటర్ పటాన్చెరువు నియోజకవర్గం వారినీ వజ్ర భారతి తెలంగాణ రాష్ట్ర బ్యూరో డా. ఏర్పుల శ్రీనివాస్, పటాన్చెరు తాలూకా రిపోర్టర్ జింక గణేష్ శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది,ఆదర్శ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా గొప్ప జాతీయ తెలుగు వజ్ర భారతి దినపత్రికను రెండు రాష్ట్రాలలో కలిపి గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్నటువంటి పరిణామాలు ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా ఉండి వెనువెంటనే సమస్యలను పరిష్కార దిశగా పత్రికల్లోని వార్తలను రాసి ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోతూ నిత్యం ప్రజల పక్షాన నిలుస్తూ దమ్ము ధైర్యంతో చట్టబద్ధంగా వార్తలను ప్రచురణ చేస్తూ అతి తక్కువ సమయంలో తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర నలుమూలల ప్రజా ఆదరణ పొందిన జాతీయ పత్రిక వజ్ర భారతి అని పత్రికను అభినందిస్తూ సమాజంలో అసమానతులను నిత్యం సమాజంలో నెలకొనే సమస్యలను ప్రజల తరఫున ప్రభుత్వాలకు వారిదిగా ఇట్లాగే కొనసాగాలని జాతీయస్థాయిలో మంచి పేరు ప్రతిష్టలు తీసుకొస్తున్న వజ్ర భారతి దినపత్రిక అంచలంచలుగా ఎదగాలని ఆశిస్తున్నాను తెలియజేయడం జరిగింది, ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వజ్రభారతి బ్యూరో డాక్టర్ ఏర్పుల శ్రీనివాస్, పటాన్చెరు నియోజకవర్గం వజ్ర భారతి రిపోర్టర్ జింక గణేష్, తో పాటు ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నాయకోటి రాజేష్, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా సానాది సాయిబాబా నియామకం




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఆగష్టు 22,(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా సానాది సాయిబాబ నియామకం.శుక్రవారం రోజున హైదరాబాద్ పట్టణంలోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో తెలంగాణ దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం చేతుల మీదుగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందుకున్న సానాది సాయిబాబ.ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులు సానాది సాయిబాబ మాట్లాడుతూ... రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ చేపట్టబోయే కార్యక్రమాలల్లో చురుకుగా పాల్గొంటూ, మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ ఆశయాల సాధనకై పోరాటం చేస్తానని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే అంతవరకు పోరాడుతామని, అంతిమంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో వెనుకబడిన వర్గాల వారికి పొందుపరిచినటువంటి హక్కుల సాధనకై నా నిరంతర పోరాటం ఉంటుందని తెలిపారు. నన్ను నమ్మి నాకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సునీల్,రాష్ట్ర యువజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఇంచార్జీ వనం రమేష్,దళిత సంఘాల రాష్ట్ర నాయకులు బయ్యారం రాజన్న,తుమ్మ శ్రీనివాస్, చిప్పల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కోర్ట్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరణ...




**● ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి... ● వరంగల్ బహిరంగ సభ కరపత్రం, పోస్టర్ ఆవిష్కరణ...**

**కరీంనగర్,ఆగస్టు22(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 24 ఆగస్టు న అంబేద్కర్ భవన్, వరంగల్ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో కరీంనగర కోర్ట్ చౌరస్తా భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్దపోస్టర్ ఆవిష్కరణ జరిగింది. మధ్య భారత దేశంలో ఆదివాసీల యొక్క హత్యాకాండను నిరసిస్తూ ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి, పోలీస్ క్యాంపులు ఎత్తివేయాలని తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. (1/70)యాక్ట్ , అటవీ హక్కుల పరిరక్షణ చట్టం, పెసా చట్టం,గ్రామసభ తీర్మానాలు అమలుపరచాలని, ఆదివాసులను చంపే హక్కు ఎవరికీ లేదని రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే హక్కును కాలరాయొద్దని అన్నారు.ఈ దేశ



సంపదపై హక్కు కొంతమంది కార్పొరేట్లకు మాత్రమే లేదని ఈ దేశ సంపద ప్రజలందరిదని తెలియజేస్తూ ఆగస్టు 24వ తేదీ అంబేద్కర్ భవన్, హనుమకొండలో(వరంగల్) ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సభలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, హనంకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, ఆదివాసీ హక్కుల కార్యకర్తలు సోనీ సోరీ, బేలబాటియా,రమణా లక్ష్మయ్య, గోడెం గణేష్ ,అదేవిధంగా పౌర హక్కుల సంఘాల నాయకులు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ నారాయణరావు, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొ. డి నరసింహారెడ్డి, ప్రో: కే వెంకట్ నారాయణకే ఎన్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భూర అభినవ్ అదేవిధంగా తెలంగాణలో ఉన్నటువంటి వామపక్ష పార్టీల నాయకులు జాన్ వెస్లీ ,చలపతిరావు, కూనమునేని సాంబశివరావు , పోటు రంగారావు, మల్లేపల్లి ప్రభాకర్, కె విశ్వనాథ్ పాటు దేశంలో ఉన్న ప్రముఖులంతా పాల్గొంటారు కావున ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు, కార్మికులు, కర్షకులు,మహిళా దళిత సంఘాల అందరు కూడా పాల్గొని ఈ సభను విజయవంతం చేయాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కరపత్రం, పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో మార్వాడి సుదర్శన్ ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కో కన్వీనర్. బాలసాని రాజయ్య కరీంనగర్ జిల్లా కో కన్వీనర్,నారా వినోద్. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు, జిందం ప్రసాద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో కన్వీనర్, భారతి నాయక్ మహిళా విభాగం నాయకురాలు, వాసాల శ్రీనివాస్ భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం సత్యాగ్రహ దీక్ష.

**● ఈనెల 25న హైదరాబాద్‌లో దీక్షలో ఆర్.కృష్ణయ్య**



**పెద్దపల్లి,ఆగస్టు 22 (పిసిడబ్ల్యూన్యూస్):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానికసంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య చేపట్టబోయే సత్యాగ్రహ దీక్షకు జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి మద్దతు తెలపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ కోరారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు బీసీ సంఘం నాయకులతో కలిసి సత్యాగ్రహ దీక్ష ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి మనోజ్ గౌడ్, తాడూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బీసీలు రిజర్వేషన్ల విషయంలో అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243డి(6) ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని గుర్తు చేశారు. అయినప్పటికీ, ప్రభుత్వాలు ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కూడా బీసీల రిజర్వేషన్ల విషయంలో స్పష్టమైన వైఖరితో ముందుకు రావాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని, అవసరమైతే రాజకీయాలకు అతీతంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ దీక్షకు రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అందరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని మించి రిజర్వేషన్లు కల్పించేందుకు గల చట్టపరమైన అవకాశాలను పరిశీలించి, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం ప్రసాద్, జిల్లా యూత్ అధ్యక్షులు నోముారి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు కర్రె కుమార్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి బొద్దుల అరుణ, బింగి రాజు, మల్యాల సంజీవ్, కందుకూరి సత్యనారాయణ, పనుగట్ల శేఖర్ గౌడ్, బొమ్మకుంట రవి, రంగు రాజేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంపై సదస్సు

**● ముఖ్యఅతిథిగా తాసిల్దార్ పున్నం చందర్**

**● జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు**



**సిరోలు ఆగస్టు 23(పి.సి.డబ్ల్యూ న్యూస్):**తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రక్షణ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం పై సధస్సు సీరోల్ గ్రామంలో మండల స్థాయి సధస్సు జిల్లా అధ్యక్షులు సభధ్యక్షుల కామ సంజీవ రావు అధ్యక్షతన జరిగిన సధస్సులో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ధర్మారపు గణేష్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఉండబడిన రాజ్యాంగల కంటే ఎంతో ఉన్నంతమయినది అన్నారు రెండు సంవత్సరాల 18 నెలల 11రోజులు రాసి ఆ మోదించుకోవడం జరిగింది. భారతదేశంలో ఉండబడిన సమాన హక్కులు కల్పించ బడింది ఈ రాజ్యాంగం ధ్వారానే మాట్లాడే హక్కు జీవించే హక్కు కల్పించబడింది అందుకే ఈ రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన బాధ్యత అందుకేనే ప్రతి గ్రామానికి ప్రతి వాడకు తీసుకుపోవాల్సిన అవసరం ఉంది. అందుకనే కులాలకు మతాలకు రాజకీయాలకు అతీతంగా భారత రాజ్యాంగ రక్షణ సధస్సులలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి ఎలక్ట్రికల్ డి ఇ విజయ్, స్థానిక తాసిల్దార్ పూర్ణం చందర్ పాల్గొని ప్రతి ఒక్కరు రాజ్యాంగ రక్షనకీ పాటు పడాలని కోరారు. భారత రాజ్యాంగమె లేకపోతే ఆఫ్రికా దేశాలు ఎ విధంగా అయితే అంతర్ యుద్ధలతో శతమాతమవుతున్నాయో మనం కూడా అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు రాజ్యాంగ రక్షణకై పాటు పడాలి ఈ కార్యక్రమలో తప్పట్ల వీరన్న రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎలక్ట్రికల్ ఏ ఇ సునీల్ కుమార్, ప్రతాపని బిక్షమయ్య, ప్రతాపని పుల్లయ్య, నీరుడు సామేలు ,జిల్లా ప్రధాన కార్యదర్శి మహబూబాబాద్ నీలకంఠ ఉపేందర్ ఇనుగుర్తి ప్రశాంత్ తగరం శ్రీరామ్ ఆలేటి రవి మాచర్ల నరేష్ ఆలేటి సాగర్ దుద్దేల మల్లయ్య గొల్ల తిరుపతయ్య మెరుగు రమేశ్ మీదతపల్లి అరవింద్ జినక పరమేష్ ఆకారపు రాము సదినం లక్ష్మయ్య సదినం సైదులు తగరం సురేశ్ వెంపటి రమేష్ కనకం బాబు మునిగంటి వెంకన్న పంజా అరుణ్ గవిని వెంకన్న మక్కల వీరన్న అందోని రాజు మందడి శ్రీకాంత్ కుమ్మరి భిక్షం తదితురులు పాల్గొన్నారు.

# హసన్ పర్తిలో మెగా స్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**హన్మకొండ ఆగస్టు 22(పిసిడబ్ల్యు న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం లో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, బోడ యుగంధర్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన 66 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కిట్స్ వాకర్స్ అధ్యక్షులు నాగమల్ల సుధీర్, ఫ్యాన్స్ సీనియర్ నాయకులు బొక్క కుమార్, మేకల రమేష్, విరుకుళ్ళ లక్ష్మణ్, బోయిని ప్రసాద్, మట్టెడ హార్మిందర్, బోడ బాబు రావు, మామిడాల బిక్షపతి, దోనపాటి చంద్రాకర్ రెడ్డి, టెంకాయల రాజు, హెూటల్ నల్ల రమేష్, పట్టెం ఓం ప్రకాష్, వెంకన్న లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేలపై చదువుకుంటున్న విద్యార్థులపై కమిషనర్ సమ్మయ్య ఆవేదన...

**హుజురాబాద్,ఆగస్టు22(పీసీడబ్ల్యూ న్యూస్):** పట్టణ పారిశుద్ధ్యాన్ని పర్యవేక్షించడంతో పాటు, విద్యార్థుల భవిష్యత్తుపై హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కె. సమ్మయ్య ప్రత్యేక శ్రద్ధ చూపారు. శుక్రవారం ఆయన ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, క్షేత్రస్థాయిలో విద్యా వాతావరణాన్ని పరిశీలించారు. 100 రోజుల పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ప్రాథమికోన్నత, ప్రతాప్‌వాడ ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన కమిషనర్, ఆవరణల పరిశుభ్రతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నేలపై కూర్చుని చదువుకుంటున్న తీరును చూసి ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక కాలంలోనూ ఈ పరిస్థితి బాధాకరమని పేర్కొంటూ, మెరుగైన వసతులు కల్పించాలని ఉపాధ్యాయులతో చర్చించారు. సరైన సౌకర్యాలు కల్పించడం ద్వారానే విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం సాధ్యమని అధికారులకు పరోక్షంగా సూచించారు.అంతేకాకుండా, కమిషనర్ స్వయంగా తరగతి గదుల్లోకి వెళ్లి గణితం, ఆంగ్లం, నైతిక విలువలు, తెలుగు ఉచ్చారణపై పాఠాలు బోధించారు. విద్యార్థులు ఆసక్తిగా వినడంపై ఉపాధ్యాయులు ఆయన చొరవను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు పలువురు ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.



# ఆదరించండి ఆదివాసి బిడ్డగా గెలిపించండి

**● తెరపైకి కొత్తగా వచ్చిన ఆదివాసి బిడ్డ.**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం, దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారంలో అదా నీ గ్రూపు వచ్చిన తర్వాత మొదటిసారి వస్తున్న ఓరియంట్ సిమెంట్ పర్మినెంట్ కార్మికుల ఎన్నికలు. ఓరియంట్ సిమెంట్ ఎన్నికల బరిలో కార్మిక ఆదివాసి బిడ్డ ! రానున్న ఓరియంట్ సిమెంట్ ఎన్నికల్లో కార్మికుల పక్షాన కార్మిక పక్షపాతిగా ఎన్నికల బరిలో ఆదివాసి బిడ్డ అభ్యర్థి గా తత్ర భీంరావ్.గతంలో ఆదివాసీ ఉద్యమాలో ఆదివాసీ సంఘాల తో పనిచేసిన అనుభవం అదేవిధంగా రాజకీయంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా పని చేసిన అనుభవం యూనియన్ చట్టాలపై అవగాహన ఉన్న వ్యక్తి. యాజమాన్యంతో చర్చించి అనేక కార్మికుల సమస్యల పైన చర్చించిన విషయాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా ఆదాని గ్రూప్ బిర్లా యాజమాన్యం నుండి కొనుగోలు చేసే క్రమంలో గేట్ ముందర 24 గంటలు నిరాహార దీక్ష చేసి గ్రామ అభివృద్ధి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కార్మికులకు ఉద్యోగ భద్రత విద్యా వైద్యం ఉద్యోగం ఉచిత అందించే విషయమై అనేక విషయాలపై యాజమాన్యం మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినటువంటి అనుభవం కల వ్యక్తి. యాజమాన్యంతో అనేక సమస్యల పైన గ్రేడ్స్, క్వాటర్స్ సంక్షేమ విషయాలు మెడికల్ మరియు కనీస వసతులు ఇలా ఇంకా చాలా సమస్యల పైన యాజమాన్యంతో చర్చించిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని మన ఓరియంట్ సిమెంట్ ఎన్నికల బరిలో ఒక ఆదివాసి బిడ్డగా కార్మిక చట్టాలపై అవగాహన ఉన్న వ్యక్తిగా మన ఓరియంట్ సిమెంట్ కర్మాగార ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతున్నది.మీరందరూ ఆశీర్వదించి నన్ను గెలిపించినట్లయితే నాతో పాటు మన కార్మికులు అందరి గెలుపు అవుతుంది. కార్మికులందరూ ఆలోచించాలని కోరుతున్నాం. తోటి కార్మికుడి ఓటేసి మన ఐక్యతను చాటాలని కోరుతూ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.

# వాటర్ బాటిల్స్ పంపిణీ



**హనుమకొండ ఆగస్టు 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** కిట్స్ వాకర్స్ అసోసియేషన్ మరియు కీశే నాగమల్ల రోజా రమణి మెమోరియ ల్ ఆధ్వర్యంలో హసన్ పర్తి అంబేద్కర్ నగర్ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్, మరియు అంగన్ వాడి కేంద్రంలో ఉచిత వాటర్ బాటిల్ పంపిణి కార్యక్రమం అధ్యక్షులు నాగమల్ల సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన డిస్ట్రిక్ట్ వాకర్స్ 303 డిప్యూటీ గవర్నర్ పావుశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ సామాజిక సేవ కార్య క్రమాలు కిట్స్ వాకర్స్ మరియు నాగమల్ల రోజా రమణి మెమోరియల్ నుండి నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా కొనియాడారు. ప్రధాన కార్యదర్శి గుండమీది విజయ్ మోహన్, ముఖ్య సలహా దారులు బోడ యుగంధర్, సభ్యులు కీర్తి సూరయ్య, చంద్రకర్ రెడ్డి, గుండమీద భాస్కర్, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైబ్రెంట్ సొసైటీ - ప్రజాసేవలో ముందంజ- పాంపాటి శ్రీకాంత్





**పెద్దపల్లి, ఆగస్టు 22 (పిసిడబ్ల్యూన్యూస్):** ప్రజలకు అవసరం ఉన్న ప్రతి సందర్భంలో సహాయ హస్తం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న వైబ్రెంట్ సొసైటీ మరోసారి తన సేవా స్ఫూర్తిని చాటింది. ఈ రోజు పెద్దపల్లి సివిల్ హాస్పిటల్ రక్తనిధి కేంద్రంలో పడాల సాయి లక్ష్మణ్ గారు రక్తదానం చేయడం విశేషం.తన పుట్టినరోజు సందర్భంగా అత్యవసర రక్త అవసరం వచ్చిన వెంటనే స్పందించి రక్తదానం చేయడం ఆయనలోని మానవతా విలువలకు నిదర్శనం. గమనించదగ్గ విషయం ఏమిటంటే, సాయి లక్ష్మణ్ ఇప్పటివరకు 13 సార్లు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న పాంపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ, "రక్తదానం మహాదానం. ప్రతి ఒక్కరూ రక్తదానంలో భాగస్వాములు కావాలి. ఒక యూనిట్ రక్తం అనేక ప్రాణాలను కాపాడుతుంది" అని పిలుపునిచ్చారు.వైబ్రెంట్ సొసైటీ ఇప్పటివరకు అనేక రక్తదాన శిబిరాలను నిర్వహించి, వందల లీటర్ల రక్తాన్ని సేకరించింది. అనేక మంది రోగుల ప్రాణాలను కాపాడడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. రక్తదానంతో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తోంది. వాటిలో ముఖ్యమైనవి: రక్తదాన శిబిరాలు , రక్త సేకరణ, ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన కార్యక్రమాలు, సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు,విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ. పేదలు, వెనుకబడిన వర్గాల సంక్షేమ సేవలుఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలుస్తూ, సమాజంలో మంచి మార్పు తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యంగా వైబ్రెంట్ సొసైటీ ముందుకు సాగుతోంది. ప్రజలందరూ తోటి ప్రజలను ఎల్లప్పుడూ సహాయంగా ఉండాలని కోరారు.

# గుర్తుర్‌లో గ్రామ సభను ఏర్పాటు చేసిన ఎంపీడీవో

**గ్రామంలో ఇంకుడు గుంతకు శ్రీకారం పెట్టిన అధికారులు**

**గ్రామ సిబ్బందికి సన్మానం చేసిన అధికారులు**



**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 22(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని గుర్తురు గ్రామపంచాయతీలో శుక్రవారం గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో మరియు ఏఈఈ హాజరయ్యారు. గ్రామ సభకు విశేష స్పందన లభించినందుకు అధికారులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్తుల ఉద్దేశించి ప్రసంగించిన ఎంపీడీవో పలు సూచనలు వారికి అందజేశారు. గ్రామంలో ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత మరియు మరుగుదొడ్డి సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో ఎక్కువ రోజులు పని దినాలు చేసినవారికి సన్మానాలు చేశారు. అనంతరం గ్రామ సిబ్బందికి కూడా సన్మానం చేయడం జరిగింది. గ్రామంలో ఇంకుడు గుంతకు ముగ్గు పోసి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి,కారోబార్ ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధికి పనుల జాతర షురూ



**మహా ముత్తారం ఆగస్టు 22(పిసిడబ్ల్యూ న్యూస్):**మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో పనుల జాతర 2025 కింద సోక్ పిట్స్ కమ్యూనిటీ సోక్ పిట్స్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్(సామూహిక మరుగుదొడ్లు), పశువుల పాక పనులు మొదలు పెట్టడం జరిగింది. ఇందులో భాగంగా మన మండల ప్రత్యేక అధికారి,ఎం వెంకటేశ్వర్లు ముత్తారం మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో కమ్యూనిటీ సోక్ పిట్ మరియు సామూహిక మరుగుదొడ్లు మహిళా సంఘం భవనం పక్కన మగ్గు పోయించి పనులు ప్రారంభం చేయించారు. మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామీణ రహదారుల కింద (సి ఆర్ ఆర్ గ్రాంట్) 24 రోడ్లు, గ్రామపంచాయతీ భవనములు మూడు, అంగన్వాడి భవనములు మూడు, సిసి రోడ్లు 3 , మేకలషెడ్లు తొమ్మిది, వానపాముల తయారీ ఒకటి, పండ్ల తోటల పెంపకం కింద 20, కమ్యూనిటీ సోక్ పిట్లు 18, మ్యాజిక్ సోక్ ఫిట్స్ 78, పనులు ఉన్నాయని వీటన్నిటిని కూడా ఈ పనుల జాతర సందర్భంగా మొదలుపెట్టి పూర్తి చేయాలని తెలిపినారు, ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీరాజ్ శాఖ డీఈ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ యం శ్రీనివాసరావు,అదనపు కార్యక్రమ అధికారి ఎం కుమారస్వామి , ఏపిఎం మాధవి , పంచాయతి సెక్రటరీ శ్రీకాంత్ క్షేత్ర సహాయకులు పద్మ , మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి



**ధర్మారం:ఆగస్టు 22(పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేశారు. 20 లక్షల రూపాయల అంచనా వ్యాయంతో జిల్లా కలెక్టర్ గారి నిధుల ద్వారా నిర్మించనున్న KGBVలో డార్మెంటరీ గదుల నిర్మాణానికి మరియు 12 లక్షల రూపాయల అంచనా వ్యాయంతో MGNREGS నిధుల ద్వారా నిర్మించనున్న అంగన్వాడి భవన నిర్మాణానికి అధికారులు మండల నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు అనంతరం కస్తూర్బా పాఠశాలను అధికారులతో కలిసి సందర్శించి విద్యార్థులతో ఉపాధ్యాయులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు

# రైతులకు సరిపడా యూరియా బస్తాలు అందజేయడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలం



**మంథని,ఆగస్టు 22(పిసిడబ్ల్యూ న్యూస్):**మంథని పట్టణంలో శుక్రవారం రోజున జరిగిన భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న పెద్దపల్లి బిజెపి మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ మంథనిలో తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్య గురించి చెప్పడం జరిగింది.రైతన్నలు రోజంతా లైన్ లో నిలబడ్డ కనీసం మూడు బస్తాల యూరియా కూడా దొరకని దౌర్భాగ్యకరమైన స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.కేంద్రం నుంచి యూరియా అన్ని రాష్ట్రాలకు డిమాండ్ కు తగ్గట్టుగా సప్లై చేస్తూ ఉంటే తెలంగాణలో మాత్రం యూరియా అడ్డదారి పడుతుందని చిన్న,సన్నకారు రైతుల పొలాలు ఎండబెడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాం తరహా లోనే యూరియా కోసం రైతన్నలు చెప్పులు లైన్లో పెట్టి పడిగాపులు కాయాల్సిన పరిస్థితులు మరవకముందే అధికార కాంగ్రెస్ పార్టీ హయాంలో మళ్లీ అప్పటి పరిస్థితులు పునారావృతం అవుతున్నాయని వారు వాపోయారు.అధికారులు మాత్రం ఇంత జరుగుతున్నా రైతులకు యూరియా సరిపడా అందిస్తున్నామని అబద్ధాలు చెప్పడం నిజంగా హాస్యా స్పదంగా ఉందని ఉన్నారు.అక్రమ యూరియా సరఫరాను నియంత్రించి చిన్న,సన్న కారు రైతులకు సరిపడు యూరియా ఎలాంటి కోతలు లేకుండా సప్లై చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేయడం జరిగింది.లేని పక్షంలో రానున్న కాలంలో వ్యవసాయ సంబంధిత కార్యాలయాలు,వ్యవసాయ సహకార కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్, అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్,పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ పార్టీ సీనియర్ నాయకులు నార మల్ల కృష్ణ,ఆ ఇంటి మల్లేష్, బూడిద తిరుపతి,కోరబోయిన మల్లికార్జున్,పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్,పట్టణ ఉపాధ్యక్షుడు ఆకుల అరుణ్,పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు పట్టణ కోశాధికారి వోడ్నాల శ్రీనివాస్,వోజ్జల మురళీకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది..

# ఆదివాసి ఉద్యమ నాయకునికి ఆర్థిక సహాయం



**మహాముత్తారం,ఆగస్టు 22(పిసిడబ్ల్యూ న్యూస్):** మహాముత్తారం మండలం మాదారం గ్రామానికి చెందిన ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు బచ్చల ఎర్రయ్య ఆర్థిక స్తోమత లేక తనకు వచ్చిన వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల కాటారం (బాలురు) భూపాలపల్లి జిల్లా బోధనేతర (నాన్ టీచింగ్) ఉద్యోగులు, నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగి బచ్చల సారక్క(స్వరూప) భర్త బచ్చల ఎర్రయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం 5000/- రూపాయలు అందజేశారు. అందజేసిన వారిలో టీజీ ట్రైంట యూనియన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు జక్కు వీరన్న, గిరిజన గురుకులం నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బీసుల శ్రీనివాస్, అల్లం మల్లయ్య, బీ బాపూజీ, పెండ్యాల సత్యనారాయణ ఉన్నారు.

# గోల్ మాల్ మార్వాడి గో బ్యాక్ మార్వాడి

**● మొబైల్ షాప్ నిర్వాహకుల నిరసన**







**మేడ్చల్ ఆగస్టు 22(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో మొబైల్ షాప్ నిర్వాహకులు మార్వాడి వ్యాపారులకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ ప్రాంతంలో ముఖ్యంగా హైదరాబాద్ నగరవ్యాప్తంగా ప్రతి రంగంలో వ్యాపారాలు చేస్తున్న మార్వాడీలు వారి సంస్కృతిని మనపై రుద్దడంతోపాటు, నాసిరకం సరుకులను విక్రయిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. గల్లీలలో పెట్టే చిన్న చిన్న దుకాణాల నుంచి హోల్సేల్ వ్యాపారులు సబ్ డీలర్లు, డీలర్లు అన్ని స్థాయిల్లో వారే వ్యాపారం నిర్వహిస్తున్నారని, స్థానికులకు వ్యాపారం చేసే అవకాశం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మార్వాడీలు నిర్వహించే దుకాణాల్లో ఏ వస్తువులు కొన్న బిల్లు ఇవ్వరని, కొన్న వస్తువు రెండు మూడు రోజుల్లో చెడిపోయినప్పటికీ స్పందించరని స్థానిక వ్యాపారులు తెలిపారు. మార్వాడీలు ఒక పథకం ప్రకారం వారి వ్యాపారులను అన్ని రంగాల్లో విస్తరింపజేసి స్థానికులను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని, ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిపల్లి బోడుప్పల్ ఉప్పల్ తదితర ప్రాంతాల్లో కొత్తగా మార్వాడీలు మొబైల్ దుకాణాలు పెట్టే ప్రయత్నం చేస్తే అడ్డుకుంటామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. మార్వాడీల రాకతో తెలంగాణలో కుల వృత్తులు చేసే వారి జీవితాలు సైతం ఆగమయ్యాయని, కిరాణా వ్యాపారం బంగారు నగలు మిఠాయి వ్యాపారాలు ఎలక్ట్రిక్, హార్డ్వేర్, బట్టల దుకాణాలు పూర్తిగా వారి ఆధీనంలోకి వచ్చాయని తద్వారా స్థానిక కుల వృత్తుల వారు కనిపించకుండా పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్వాడీల మోసాలు దోపిడీలపై ప్రభుత్వం స్పందించి తమకు ఉపాధి రక్షణ కల్పించాలని కోరారు.

# ట్రై సైకిళ్ల పంపిణీ

**● తెలంగాణ అమరిక తెలుగు సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ.**

**● ముఖ్య అతిథిగా పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్.**




**మేడ్చల్ ఆగస్టు 22(పిసిడబ్ల్యూ న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సంఘం హోటల్ ఆవరణంలోతెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో వికలాంగులకు ట్రై సైకిల్లు, చేతి కర్రల పంపిణీ నిర్వహించారు. తెలుగు అమెరికా సంఘం అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఇందులో భాగంగానే దివ్యాంగులకు అండగా నిలవాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు సంఘం ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్,బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి,పాల్గొని వికలాంగులకు ట్రై సైకిల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న తెలంగాణ అమెరికా తెలుగు సంఘం నిర్వాహకులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో టిటిఏ ప్రతినిధులు మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ

**● తెలంగాణ రాష్ట్ర కార్మిక బొగ్గు గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**

**భీమారం ఆగస్టు 22(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి పర్యటనలో భాగంగా మండల కేంద్రంలో 12 లక్షలు వ్యయంతో అంగన్వాడీ కేంద్రానికి శంకుస్థాపన చేశారు. నూతన అంగన్వాడి కేంద్రానికి శంకుస్థాపన చేసి సకాలంలో ఈ అంగన్వాడీ కేంద్రాన్ని అందుబాటులోకి తేవాలని స్థానిక అధికారులను ఆదేశించారు. అదేవిధంగా భీమారం మండల కేంద్రంలో బస్టాండ్ లేదని భీమారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయిని శ్రీకాంత్ ఎమ్మెల్యేకు వివరించగానే సుముఖంగా స్పందించి విశాఖ ట్రస్ట్ ద్వారా బస్ స్టాండ్ నిర్మాణానికి హామీ ఇచ్చారు. అనంతరం స్థానికంగా ఉన్నటువంటి పొనకంటి సరస్వతి తనకు ఇల్లు లేదని నిరుపేదనని తనకు ఎవరూ లేరని మంత్రి అడగగానే వాళ్ళ ఇంటికి వెళ్లి ఇంటిని సందర్శించి హామీ ఇచ్చారు. స్థానికంగా ఉన్న అధికారులకు నిజమైన లబ్ధిదారులకు కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించినందుకు పొడేటి రవికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అన్ని శాఖల అధికారులు, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గోవాలో చిరు బర్త్‌డే వేడుకలు

## కేక్ కట్‌చేసి తినిపించిన చెర్రీ -మీరెప్పటికీ మా హీరో అంటూ వీడియో షేర్

మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా ఆయన తన కుటుంబంతో కలిసి గోవాలో వేడుకలు జరుపుకున్నారు. బర్త్‌డే వేడుకలు ఎంతో ఘనంగా, సంతోషంగా జరుగుతున్నాయి. అభిమానులు, సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు సోషల్ మీడియా వేదికగా చిరుకు శు భాకాంక్షలు తెలుపుతూ పోస్ట్‌లు చేస్తున్నారు. ఈ సందర్భంగా చిరు తనయుడు మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ తన తండ్రికి ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలియజేస్తూ ఓ ఎమోషనల్ వీడియోను షేర్ చేశాడు. వీడియోలో చరణ్ తండ్రికి కేక్ తినిపిస్తూ, చిరు పాదాలకు నమస్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నాడు. ఆ తర్వాత ఇద్దరూ ప్రేమతో ఆలింగనం చేసుకున్నారు. చిరంజీవి కూడా చరణ్‌కు కేక్ తినిపిస్తూ కుమారుడిపై తనకున్న ప్రేమని తెలియజేశారు. అయితే రామ్



చరణ్ తన తండ్రికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పెట్టిన పోస్ట్ అందరిని టచ్ చేసింది. 'ఇది కేవలం మీ పుట్టినరోజు మాత్రమే కాదు నాన్న... ఇది మీ లాంటి గొప్ప వ్యక్తికి జరుపుతున్న గొప్ప సంబరమూ! నా హీరో, నా గైడ్, నా ప్రేరణ మీరు. నా ప్రతి విజయం, నేను మోసే విలువలు అన్నీ మీ నుంచే వచ్చాయి. 70 ఏళ్ల వయసులో కూడా మీరు మా హృదయంలో యువకుడిగా ఉండి, మాకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మీరు ఆనందంగా, ఆరోగ్యంగా మరెన్నో సంవత్సరాలు ఉండాలని ప్రార్థిస్తున్నాను. ఎవరైనా కోరుకునే ఉత్తమ తండ్రిగా ఉన్నందుకు ధన్యవాదాలు నాన్న అంటూ రామ్ చరణ్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ పోస్ట్ క్షణాల్లోనే వైరల్‌గా మారింది. మెగా అభిమానులు ఈ వీడియోను పెద్దఎత్తున షేర్ చేస్తూ హ్యాష్‌ట్యాగ్‌లతో సోషల్ మీడియాని షేక్ చేస్తున్నారు.



# టిడిఆర్ సినిమా షురూ

టి.డి.ఆర్ సినిమాస్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్.1 గా కుంచం శంకర్ దర్శకత్వంలో తలారి దినకరణ్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు గురువారం నాడు ఘనంగా జరిగాయి. ముహూర్తపు సన్నివేశానికి రామ్ అబ్బరాజు క్లాప్ నివ్వగా, ప్రశాంత్ కుమార్ దిమ్మెల కెమెరా స్విచాన్ చేసి గౌరవ దర్శకత్వం వహించారు. రామ్ అబ్బరాజు, ప్రశాంత్ దిమ్మెల, అడిదాల విజయ్‌పాల్ రెడ్డి స్క్రిప్ట్ అందించారు. పవన్ కేసరి, కావ్యా కళ్యాణ్ రామ్ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ సంగీతాన్ని అందించనున్నారు.ఇక ఈ మూవీ ప్రారంభోత్సవం సందర్భంగా హీరో పవన్ కేసరి మాట్లాడుతూ "నా బాల్య స్నేహితుడు సన్నీ స్థాపించిన ఈ బ్యానర్ మీద సినిమా (%ఖీఱశ్రీఎ ఝఱ- అవతీ%) చేస్తుండటం ఆనందంగా ఉంది. విజయ్ మంచి సంగీతాన్ని ఇవ్వబోతోన్నారు"అని అన్నారు. తలారి హేమావతి రెడ్డి మాట్లాడుతూ "పవన్, కావ్యతో పని చేస్తుండటం ఆనందంగా ఉంది. శంకర్ ఓ మంచి కథతో రాబోతోన్నారు. త్వరలోనే ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ కావ్యా కళ్యాణ్ రామ్, డైరెక్టర్ కుంచం శంకర్, విజయ్ బుల్గానిన్ తదితరులు పాల్గొన్నారు.

# మన శంకర వరప్రసాద్

## వెంకటేశ్ వాయిస్‌తో విడుదల




మెగా157 । మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు 2025 పుట్టినరోజు మరపురాని వేడుకగా మారబోతోంది. ఫ్యాన్స్ ఆశించినట్లుగానే క్రేజీ అప్‌డేట్స్ వరుసబెట్టి వచ్చేస్తున్నాయి. మెగా అభిమానులు మాత్రమే కాదు, సినీ ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిరంజీవి - అనిల్ రావిపూడి సినిమా -టైటిల్, గ్లింప్స్ ఎట్టకేలకి విడుదలైంది.చిరంజీవి -అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా -టైటిల్‌ను అధికారికంగా ఖరారు చేశారు. 'మన శంకర వరప్రసాద్ గారు అనే -టైటిల్ కొద్ది రోజులుగా ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతుండగా, అదే -టైటిల్‌ని అఫీషియల్‌గా ప్రకటించారు. ఈ -టైటిల్‌ను విక్టరీ వెంకటేష్ వాయిస్ ఓవర్‌తో అందించడం స్పెషల్ హైలైట్. చిరంజీవి, వెంకటేష్ మధ్య మంచి స్నేహబంధం ఉండటంతో, ఈ ప్రాజెక్ట్‌లో వెంకీ కీలక పాత్రలో కనిపించనున్నారు. గ్లింప్స్ లో చిరంజీవి సూట్ ధరించి సిగరెట్ తాగుకుంటూ అలా వస్తుండడం చూసి ఫ్యాన్స్ ఆనందం అంతా ఇంతా కాదు. చివరిలో గుర్రం పట్టుకొని నడుచుకుంటూ వచ్చే షాట్ కూడా అదిరిపోయింది. ఇక మన శంకర వర ప్రసాద్ గారు పండక్కి వస్తున్నారు అంటూ వెంకీ చెప్పడం మరో హైలైట్ అయింది. ఈ సినిమా 2026 సంక్రాంతికి థియేటర్లలోకి రాబోతోంది. గతంలో అనిల్ - వెంకటేష్ కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 వంటి హిట్ కామెడీ ఎంటర్-టైనర్లు సంక్రాంతికి రిలీజై ఘన విజయం సాధించిన నేపథ్యం చూస్తే, ఈసారి కూడా అదే మ్యాజిక్ రిపీట్ కావొచ్చన్న అంచనాలు బలపడుతున్నాయి. చిరంజీవి నటిస్తున్న ఫ్యాంటసీ డ్రామా 'విశ్వంభర' నుంచి గ్లింప్స్ ఇప్పటికే రిలీజ్ కాగా, ఇది అలరించింది. ఈ చిత్రం 2026 వేసవిలో థియేటర్లలోకి వచ్చే అవకాశముంది. ఇక ఈ రోజు సాయంత్రం చిరంజీవి - బాబీ కొల్లి కాంబోలో మరో కొత్త సినిమా అనౌన్స్‌మెంట్ ఉంటు-ంది. 'వాల్తేరు వీరయ్య' తరహాలోనే మాస్ మజా ఉన్న సినిమా ఉండబోతుందని సమాచారం. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించనుంది.

# అఖండ-2 విలన్ ఆది పినిశెట్టి

నందమూరి బాలకృష్ణను చూసినవాళ్లెవరైనా ఆయన ఎనర్జీకి ఫిదా అయిపోవాల్సిందే. తాజాగా టాలెంటెడ్ యాక్టర్ ఆది పినిశెట్టి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. బాలయ్యతో కలిసి నటించడం ఓ ప్రత్యేక అనుభవంగా మిగిలిందని చెబుతూ, బాలకృష్ణ గారు ఒక వ్యక్తి కాదు... ఓ శక్తి. ఆయన ఒరిజినల్ గా స్క్రీన్ మీద కనిపించేలా నిజ జీవితంలోనూ పవర్ హౌస్ లాంటి వ్యక్తిత్వం కలవారు అంటూ పొగడ్తల వర్షం కురిపించారు. తెలుగులో మోస్ట్ అవైటెడ్ మూవీగా వస్తున్న అఖండ 2 కోసం బాలయ్య-బోయపాటి శ్రీను మళ్లీ కలిశారు. ఈ సినిమాలో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ విషయమై ఓ ఇంటర్వ్యూలో స్పందించిన ఆయన, బాలయ్య గారి పనితీరు, కష్టపడే



తత్వం చాలా మందికి స్ఫూర్తిదాయకం. స్క్రీన్ పైనా, ఆఫ్ స్క్రీన్ పైనా ఆయన ఎనర్జీ అసాధారణం అన్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వ శైలిపై ఆది ప్రశంసలు కురిపిస్తూ, ఆయన డైరెక్షన్‌లో ఓ మ్యాజిక్ ఉంటుంది. బాలయ్య- బోయపాటి కాంబినేషన్ అంటేనే ఆడియన్స్‌లో భారీ అంచనాలు ఉంటాయి. అలాంటి సినిమా లో నాకూ ఛాన్స్ రావడం అదృష్టంగా భావిస్తున్నాను' అన్నారు. గతంలోనూ బోయపాటి దర్శకత్వంలో పనిచేసిన అనుభవం ఉందని, ఈ సారి మరింత బలమైన పాత్ర దక్కిందని వెల్లడించారు ఆది. తనకు విలన్ పాత్రల్లో నటించడంపై ఉన్న ఆసక్తిని వెల్లడించిన ఆది, విలన్ క్యారెక్టర్లకు ఎలాంటి పరిమితులు ఉండవు. అవి నటనకు విశేషమైన అవకాశాలు కలిగిస్తాయి. మంచివాడు కాదు, చెడ్డవాడు కాదు, మిడిల్‌లో ఉండే పాత్రలే ఎక్కువ బలాన్నిస్తాయి. అందుకే విలన్ పాత్రలు నాకు ఎక్కువ ఇష్టంగా ఉంటాయి అని అన్నారు. ఇక అఖండ 2 సినిమాను సెప్టెంబర్ 25న విడుదల చేయాలని మొదట భావించగా, పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం వల్ల సినిమా వాయిదా పడే అవకాశం ఉందని ఫిలింనగర్ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. ప్రగ్యా జైస్వాల్, సంయుక్త మీనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం అందిస్తున్నారు.

# రామ్ గోపాల్ వర్మలా తయారవుతున్నావన్నారు

## : బాలీవుడ్‌పై అనురాగ్ కశ్యప్ సంచలన వ్యాఖ్యలు

ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ హిందీ చిత్ర పరిశ్రమపై, తన వ్యక్తిగత జీవితంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ముంబైలోని వాతావరణం తనను మానసికంగా కుంగదీసిందని, చాలామంది తనను కాపాడే నెపంతో 'రామ్ గోపాల్ వర్మ దారిలో వెళుతున్నావు' అంటూ వ్యాఖ్యానించారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ముంబైని వదిలి దక్షిణాదికి మకాం మార్చానని, ఇక్కడ ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నానని ఆయన స్పష్టం చేశారు.తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అనురాగ్ తన మనసులోని మాటను బయటపెట్టారు. "హిందీ చిత్ర పరిశ్రమలో నిర్మాతలు కేవలం బాక్సాఫీస్ లెక్కలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. సృజనాత్మకతను పట్టించుకోవడం లేదు. నా అభిప్రాయాలను ముక్కుసూటిగా చెబుతాననే కారణంతో నన్ను చెడుగా చూశారు. నాతో ఉంటే స్టూడియోల నుంచి అవకాశాలు రావని చాలామంది నన్ను దూరం పెట్టారు" అని ఆయన వాపోయారు.ఈ క్రమంలో తాను తీవ్రమైన డిప్రెషన్‌లోకి



వెళ్లానని అనురాగ్ తెలిపారు. నెట్‌ఫ్లిక్స్ కోసం తాను ఎంతో ఇష్టపడి చేస్తున్న 'మాగ్జిమమ్ సిటీ' అనే ప్రాజెక్ట్ అకస్మాత్తుగా ఆగిపోవడం తనను మరింత కుంగదీసిందన్నారు. "ఆ సమయంలో నేను హిందీ సినిమాలు చూడటం పూర్తిగా మానేశాను. కొత్త దర్శకులు, ముఖ్యంగా మలయాళ చిత్రాలను ఎక్కువగా చూడటం మొదలుపెట్టాను" అని పేర్కొన్నారు.

# సమంతతో 200 కోట్ల ఎక్స్‌పెరిమెంట్..?

సౌత్ స్టార్ హీరోయిన్ సమంత ఈమధ్యనే తన 15 ఏళ్ల సినీ వసంతాలను పూర్తి చేసుకుంది. ఇన్నేళ్ల జర్నీలో సమంత ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. ఇలా వచ్చి అలా కనుమరుగయ్యే హీరోయిన్స్ ఉన్న ఈ టైం లో ఏమాయ చేసావే సినిమాతో పరిచయమై తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకుంది అమ్మడు. కెరీర్ లో స్టార్ క్రేజ్ ని త్వరగానే అందుకుంది సమంత. తొలి సినిమా హిట్ ఆ తర్వాత రాజమౌళి దృష్టిలో పడి ఈగ ఛాన్స్ రావడం. అది కూడా సూపర్ హిట్ అవ్వడం మహేష్, ఎన్ టీ ఆర్ ఇలా స్టార్స్ తో నటించడంతో అమ్మడి రేంజ్ మరింత పెరిగింది. తెలుగులో స్టార్ అయిన సమంత అటు తమిళ్ లో కూడా అదే రేంజ్ ఫాం కొనసాగించింది. అక్కడ కూడా స్టార్స్ తో కలిసి జత కట్టి సత్తా చాటింది సమంత. ఐతే ప్రతి హీరోయిన్ కి కెరీర్ లో కొంత బ్యాడ్ టైం నడుస్తుంది. ఆ టైం ని కూడా చాలా సమర్ధవంతంగా ఫేస్ చేసింది సమంత. ఇక పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్ లో ఇబ్బందులు ఆమెను మరింత వెనక్కి నెట్టాయి. మయోసైటిస్ వల్ల సమంత దాదాపు రెండేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉంది. తెలుగులో విజయ్ దేవరకొండతో ఖుషి సినిమా చేసిన సమంత ఆ తర్వాత మరో సినిమాకు సైన్ చేయలేదు. ఐతే ఆఫ్టర్ లాంగ్ టైం సమంత శుభం సినిమాలో క్యామియో రోల్ చేసింది. ఐతే అది కూడా తన సొంత ప్రొడక్షన్ లో సినిమా కాబట్టే ఆ మూవీలో నటించింది. సమంత ఎప్పుడు వెనకపడ్డా కూడా దానికి డబుల్ ఫోర్స్ తో మళ్లీ ముందుకొస్తుంది. సమంత లీడ్ రోల్ లో రక్త్ బ్రహ్మాండ్.. ఈమధ్యనే సిటాడెల్ సీరీస్ తో బాలీవుడ్ ఆడియన్స్ ని అలరించిన సమంత. నెక్స్ట్ రాజ్ అండ్ డీకే చేస్తున్న 200 కోట్ల ప్రాజెక్ట్ లో నటిస్తుందని తెలుస్తుంది. రాజ్ అండ్ డీకే తో సమంత కాంబినేషన్ లో ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ సీరీస్ లు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆ దర్శక ద్వయం నెక్స్ట్ రక్త్ బ్రహ్మాండ్ అంటూ ఒక సీరీస్ ని చేస్తున్నారు. నెట్ ఫ్లిక్స్ నిర్మిస్తున్న ఈ వెబ్ సీరీస్ 200 కోట్ల బడ్జెట్ తో భారీగా ఉండబోతుందట. ఇందులో సమంత లీడ్ రోల్ లో నటిస్తుంది. సమంతతో అంత బడ్జెట్ తో సీరీస్ అంటే రిస్క్ అనే చెప్పొచ్చు. కానీ సబ్జెక్ట్ మీద ఉన్న కాన్ ఫిడెన్స్ తో ముందుకెళు _న్నారట.

